RNI : TELTEL12208
చార్మినార్ ఎక్స్‌ప్రెస్

# గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం

చార్మినార్ ఎక్స్ ప్రెస్, నిర్మల్ జిల్లా న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 24,



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా నిర్మల్ డిప్యూటీ కలెక్టర్ వి .భుజంగరావు విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించినారు.తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్ట్స్ కానీ, సైన్స్ గానీ సబ్జెక్టు ను అవగాహన చేసుకుని లోతుగా చదివినట్లయితే అవకాశాలు సులభంగా వస్తాయని ఉద్బోధించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకొని ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి వివిధ ఉద్యోగాలను పొందవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్ని అవగాహన చేసుకుంటే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను సులభంగా అధిగమించవచ్చని తెలిపారు. నేను కూడా గ్రామీణ ప్రాంతంలో చదువుకొన్నానని, ఈ స్థాయికి రావడానికి ప్రభుత్వ విద్యాలయాలే కారణమని వివరించారు. గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని,మంచి ఉద్యోగాలను పొందాలని సూచించినారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు,తరగతిలో మొదటి ర్యాంకు సంపాదించిన విద్యార్థులకు బహుమతులను డిప్యూటీ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ గురుకులంలో చదివి మైనింగ్ డిపార్ట్మెంట్లో రాయల్టీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న కాంబ్లీ ఆనంద్ గౌరవ అతిథిగా వచ్చి, నేను ఈ స్థాయికి రావడానికి గురుకుల గురువుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. ముప్పది సంవత్సరాల క్రిందట ఆసిఫాబాద్ లో మీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మా గురువు, వారి మోటివేషన్ వల్లనే నేను ఈ స్థాయికి వచ్చానని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య విద్యార్థులకు తెలియజేశారు. దీనిలో ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని దానికి తగిన ప్రణాళికలు వేసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు. తర్వాత అతిథులను ప్రిన్సిపాల్ ,స్టాఫ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.స్వప్న కే. శ్వేత ఈశ్వరమ్మ , నీత, మమత, సరిత శ్రావణి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

**నిర్మల్ అర్బన్:** ఇష్టంతో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఆర్వో భుజంగరావు అన్నారు. బుధవారం నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. భూగర్భగనుల శాఖ ఇన్‌స్పెక్టర్ కాంబ్లీ ఆనంద్, ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ ట్యాబ్లెట్ల ఉచిత పంపిణీ

చార్మినార్ ఎక్స్ ప్రెస్, నిర్మల్ జిల్లా న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 10,



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రోగ్రాం మేనేజర్ వంశీ ముత్యపు కళాశాలకు 30 శాంసంగ్ టాబ్లెట్లను ఇన్ఫోసిస్ కంపెనీ తరపున ఉచితంగా అందించారు. డిజిటల్ లిటరసీని గ్రామీణ ప్రాంతాల్లో, గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాలలో విస్తరింప చేయడం కోసం ఇన్ఫోసిస్ కంపెనీ గ్రామీణ గురుకుల విద్యాలయాల్లో టాబ్లెట్స్ ప్రదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ కళాశాలకు అందించారు.అంతేకాక వంశీ గారు స్ప్రింగ్ బోర్డ్ ద్వారా డిజిటల్ లిటరసీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి స్వప్న, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ సుమలత ఎస్. వీణ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కాలేజీలో వ్యక్తిత్వ వికాస పాఠాలు

నేటి వార్త నిర్మల్ ఏప్రిల్ 3.లక్ష్మి నర్సయ్య




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనికి ఇంపాక్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ .వెంకట్రావు మాట్లాడుతూ మెమరీ టెక్నిక్స్ చిన్న చిన్న కథల ద్వారా తెలియజేశారు. అంతేగాక మైండ్ లాంగ్వేజ్ (మేధో భాష) ఉంటుందో సోదాహరణంగా వివరించారు. ఈ సంస్థ డైరెక్టర్ కే.తిరుపతి ఎన్నో ప్రేరణాత్మక అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. ఏది ముఖ్యమైంది, ఏది ముఖ్యమైనది కాదో తెలుసుకొని మన జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని బోధించారు. దీనిలో సంస్థ ట్రైనర్ పరశురాం కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్స్ పాల్ డాక్టర్ స్వప్న స్పందన సరిత రాధిక అనూష జాహ్నవి రాణి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.వీరిని ప్రిన్సిపాల్,స్టాఫ్ ఘనంగా సత్కరించారు.

# ఇన్ఫోసిస్ ట్యాబ్లెట్ల ఉచిత పంపిణీ

చార్మినార్ ఎక్స్ ప్రెస్, నిర్మల్ జిల్లా న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 10,



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రోగ్రాం మేనేజర్ వంశీ ముత్యపు కళాశాలకు 30 శాంసంగ్ టాబ్లెట్లను ఇన్ఫోసిస్ కంపెనీ తరపున ఉచితంగా అందించారు. డిజిటల్ లిటరసీని గ్రామీణ ప్రాంతాల్లో, గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాలలో విస్తరింప చేయడం కోసం ఇన్ఫోసిస్ కంపెనీ గ్రామీణ గురుకుల విద్యాలయాల్లో టాబ్లెట్స్ ప్రదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ కళాశాలకు అందించారు.అంతేకాక వంశీ గారు స్ప్రింగ్ బోర్డ్ ద్వారా డిజిటల్ లిటరసీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి స్వప్న, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ సుమలత ఎస్. వీణ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల డిగ్రీ కాలేజీలో వ్యక్తిత్వ వికాస పాఠాలు

నేటి వార్త నిర్మల్ ఏప్రిల్ 3.లక్ష్మి నర్సయ్య




తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనికి ఇంపాక్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ .వెంకట్రావు మాట్లాడుతూ మెమరీ టెక్నిక్స్ చిన్న చిన్న కథల ద్వారా తెలియజేశారు. అంతేగాక మైండ్ లాంగ్వేజ్ (మేధో భాష) ఉంటుందో సోదాహరణంగా వివరించారు. ఈ సంస్థ డైరెక్టర్ కే.తిరుపతి ఎన్నో ప్రేరణాత్మక అంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలియజేశారు. ఏది ముఖ్యమైంది, ఏది ముఖ్యమైనది కాదో తెలుసుకొని మన జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించాలని బోధించారు. దీనిలో సంస్థ ట్రైనర్ పరశురాం కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు వైస్ ప్రిన్స్ పాల్ డాక్టర్ స్వప్న స్పందన సరిత రాధిక అనూష జాహ్నవి రాణి తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.వీరిని ప్రిన్సిపాల్,స్టాఫ్ ఘనంగా సత్కరించారు.

# క్షేత్ర సందర్శన

**నిర్మల్ అర్బన్:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా నిర్మల్ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఇండస్ట్రియల్ క్షేత్రసందర్శన చేపట్టారు. శనివారం నిజామాబాద్‌లోని కాకతీయ శాండ్‌బాక్స్ ఎన్‌జీవో, ఐటీ టవర్‌ను సందర్శించారు. కంపెనీ వివరాలు, ఉద్యోగ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ శాండ్‌బాక్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమలత, వీణ, వసుమతి, వనజ, అన్నపూర్ణ, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎన్ఏఏసి అస్సేస్మెంట్ అండ్ అక్రిడేషన్ వర్క్ షాప్



**నిర్మల్ నేటి వార్త ప్రధినిది,మార్చి 30.**

ఎన్ఏఏసి అస్సేస్మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం ఒకరోజు వర్క్ షాప్ ని నిర్మల్ పట్టణంలోని స్థానిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ని నిర్వహించడానికి బైంసా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి డాక్టర్. వి.మధు , అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ బోటనీ ,జి .సుభాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (నిర్మల్) ప్రిన్సిపాల్ సర్ ఇ. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డి . మమత , ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ కే . శ్వేత ,జి . సుమలత( ప్రోగ్రాం కోఆర్డినేటర్) అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఐటి టవర్ ను సందర్శించిన విద్యార్థినులు




**నేటి వార్త నిర్మల్ ప్రధినిది.మార్చి 30.**

ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా నిర్మల్ జిల్లా తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు నిజామాబాద్ కాకతీయ శాండ్ బాక్స్ యన్.జి.ఓ ను, ఐటి టవర్ ను సందర్శించి కంపెనీ వివరాలు ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కళాశాలకు కాకతీయ శాండ్ బాక్స్ సంస్థకు యం.ఓ.యు కుదుర్చుకున్నటు కళాశాల ప్రిన్సిపల్ ఇ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విజిట్ లో కంప్యూటర్ సైన్స్, మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు డా. జి.సుమలత, యస్.వీణ, డా.జి.వసుమతి, జి.వనజ, ఇ.అన్నపూర్ణ, ఆర్.లావణ్య పాల్గొన్నారు.



అందజేసిన ట్యాబ్‌లతో విద్యార్థినులు, ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

# విద్యార్థినులకు ట్యాబ్‌ల అందజేత

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ
మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. బుధవారం
స్థానిక విద్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు
వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోగ్రాం మేనేజర్
వంశీ హాజరై 30 మందికి వీటిని సమకూర్చారని చెప్పారు. నేటి రోజుల్లో
మారుతున్న విద్యావిధానం నేపథ్యంలో పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని
వీటిని అందజేశారని వెల్లడించారు. అంతకుముందు ట్యాబ్‌ల వినియోగంపై
అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, కంప్యూటర్
అధ్యాపకులు సుమలత, వీణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



అందజేసిన ట్యాబ్‌లతో విద్యార్థినులు, ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

# విద్యార్థినులకు ట్యాబ్‌ల అందజేత

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. బుధవారం స్థానిక విద్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోగ్రాం మేనేజర్ వంశీ హాజరై 30 మందికి వీటిని సమకూర్చారని చెప్పారు. నేటి రోజుల్లో మారుతున్న విద్యావిధానం నేపథ్యంలో పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని వీటిని అందజేశారని వెల్లడించారు. అంతకుముందు ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, కంప్యూటర్ అధ్యాపకులు సుమలత, వీణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఏసి అస్సేస్మెంట్ అండ్ అక్రిడేషన్ వర్క్ షాప్



**నిర్మల్ నేటి వార్త ప్రతినిధి,మార్చి 30.**

ఎన్ఎఏసి అస్సేస్మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం ఒకరోజు వర్క్ షాప్ ని నిర్మల్ పట్టణంలోని స్థానిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ని నిర్వహించడానికి బైంసా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి డాక్టర్. వి.మధు , అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ బోటనీ ,జి .సుభాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (నిర్మల్) ప్రిన్సిపాల్ సర్ ఇ. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డి . మమత , ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ కే . శ్వేత ,జి . సుమలత( ప్రోగ్రాం కోఆర్డినేటర్) అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఐటి టవర్ ను సందర్శించిన విద్యార్థినులు




**నేటి వార్త నిర్మల్ ప్రతినిది.మార్చి 30.**

ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా నిర్మల్ జిల్లా తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు నిజామాబాద్ కాకతీయ శాండ్ బాక్స్ యన్.జి.ఓ ను, ఐటి టవర్ ను సందర్శించి కంపెనీ వివరాలు ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కళాశాలకు కాకతీయ శాండ్ బాక్స్ సంస్థకు యం.ఓ.యు కుదుర్చుకున్నటు కళాశాల ప్రిన్సిపల్ ఇ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విజిట్ లో కంప్యూటర్ సైన్స్, మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు డా. జి.సుమలత, యస్.వీణ, డా.జి.వసుమతి, జి.వనజ, ఇ.అన్నపూర్ణ, ఆర్.లావణ్య పాల్గొన్నారు.

19/09/2022

# వజ్రోత్సవ 'కళ'



నృత్యం చేస్తున్న విద్యార్థిని



జెండా వందనం చేస్తూ నృత్యం చేస్తున్న విద్యార్థులు



డోలు వాయిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్, అదనపు కలెక్టర్లు

తెలంగాణ సంస్కృతిలో కళలకు ప్రత్యేక స్థానం ఉందని, కళలు మన జీవితాలతో మమేకమై ఉన్నాయని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆదివారం జిల్లా కేంద్రంలోని దివ్యగార్డెన్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ముషరఫ్‌అలీ ఫారూఖీ, అదనపు కలెక్టర్లు హేమంత్ బోర్కడే, రాంబాబు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. స్వాతంత్ర్య సమరయోధులు ఆకుల భోజమ్మ, జుట్టు లక్ష్మీనారాయణ, సత్యనారాయణను సన్మానించారు. అనంతరం బతుకమ్మ ప్రాధాన్యతను తెలిపే నృత్యరూపకం, గుస్సాడి, చిందు యక్షగానం, దేశభక్తి గేయాలు, నాటికలు, తెలంగాణ గేయాలతో కళాకారులు అలరించారు. తెలంగాణ వీరుల పోరాట స్ఫూర్తిని విద్యార్థులు నాటిక రూపంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, డీఎస్పీ జీవన్‌రెడ్డి, డీఈవో రవీందర్‌రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీపీఆర్వో తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

- నిర్మల్‌టౌన్

# మహిళా డిగ్రీ కళాశాలకు స్థల పరిశీలన

సారంగాపూర్, న్యూస్‌టుడే : సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని అదనపు కలెక్టర్ రాంబాబు శుక్రవారం పరిశీలించారు. సారంగాపూర్ మండలం చించోలి(బి) శివారులో ఆరు ఎకరాల భూమిని ఇందుకు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. అక్కడికి వెళ్లిన అదనపు కలెక్టర్ భూవిస్తీర్ణం, భౌతిక పరిస్థితులు, భూదస్త్రాలను పరిశీలించారు. తహసీల్దార్ సి.సంతోష్‌రెడ్డి, ఆర్ఐ ముంతాజ్, ఎంసీ యోహన్ ఉన్నారు.



దస్త్రాలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు

అశోక్, ఆలయ పూజారి సురేశ్ ఆచారి పాల్గొన్నారు.

28-04-2023

## 'విద్యార్థినుల ఇబ్బందులు తీర్చాలి'

**నిర్మల్ అర్బన్ :** నిర్మల్‌లోని మహిళా డిగ్రీ కళాశాల వసతి గృహంలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్. అరవింద్ అన్నారు. గురువారం స్థానిక హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. అద్దె భవనంలో కొనసాగుతున్న వసతి గృహం విద్యార్థినుల సంఖ్యకు తగ్గట్టుగా సరిపోవడం లేదని పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్, కమిటీ సభ్యులు పరమేశ్వర్, వాణి పాల్గొన్నారు.

12/01/2023

# దరఖాస్తుల ఆహ్వానం

**నిర్మల్ పట్టణం:** తెలంగాణ ప్రభుత్వ సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో 2023- 24 విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఫిబ్రవరి 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక కళాశాల ప్రిన్సిపల్ ఇ.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్మీడియట్ 40 శాతం మార్కులతో పూర్తిచేసినవారు, ప్రస్తుతం ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. బీఎస్సీ (ఎంపీసీ, బీజడ్‌సీ, ఎంజడ్‌సీ, ఎంఎస్‌సీఎస్), బీకాం కంప్యూటర్స్, బీఏ (హెచ్‌ఈపీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. https:///tswreis.ac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# సమాజానికి ఉపయోగపడే రచనలు చేయాలి

14/05/2023

**నిర్మల్ పట్టణం, న్యూస్ టుడే:** రచనలు, కవిత్వం ఏదైనా సమాజానికి ఉపయోగ పడేలా ఉండాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పి. వెంకటేశ్వర్లు సంపాదకత్వంలో వచ్చిన బాల మందారాలు కథా సంకలనాన్ని శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అనూష, వర్ష రాసిన కథలు అందులో ప్రచురితమవ్వడాన్ని అభినందించారు. భవిష్యత్తులో గొప్ప రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, అధ్యాపకురాలు శ్రావణి పాల్గొన్నారు.



**సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

13/3/2024

# గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు సన్నద్ధంకండి

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** తెలంగాణ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, ఇందుకు సన్నద్ధం కావాలని జిల్లా అదనపు పాలనాధికారి కిషోర్‌కుమార్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నమూనా దరఖాస్తు ప్రతుల గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ సాంఘిక, గిరిజన, మహాత్మా జ్యోతిబా పులే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో టీజీఆర్‌డీసీ సెట్ 2024-25 విద్యాసంవత్సరానికి డిగ్రీలో ప్రథమ సంవత్సరం (ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12 చివరి తేదీ అని, అదే నెల 28న ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల నిర్మల్ ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పి.స్వప్న, ఎ.సుప్రియ తదితరులు పాల్గొన్నారు.



నమూనా దరఖాస్తుల ప్రతులను ఆవిష్కరిస్తున్న జిల్లా అదనపు పాలనాధికారి కిషోర్‌కుమార్, ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు

19/2/2024

# వెల్లివిరిసిన విద్యాకుసుమాలు

**● కష్టపడి చదివి.. ఉన్నత విశ్వవిద్యాలయానికి ఎంపికై..**

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** సాధించాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని నిరూపించారు ఈ విద్యార్థినులు. పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారైనా.. చదివే ధ్యేయంగా ముందుకెళ్లారు. నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు మొగిలి ప్రవల్య, పాక్రె రాధిక ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒక్కటైన అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీలో పీజీ కోర్సుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో గత ఏడాది డిసెంబరు 24న పోటీ పరీక్ష నిర్వహించగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఏడాది జనవరి 17న చేపట్టిన ఆన్‌లైన్ ముఖాముఖిలోనూ తమదైన ప్రతిభాపాటవాలతో బెంగుళూరులో ఎంఏ(ఎడ్యుకేషన్) సీటు సాధించారు. సొసైటీ ప్రోత్సాహం, ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఇచ్చే శిక్షణ, సూచనలు, సలహాలతో వారు సాధించి గురుకులంలో తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు.

## పట్టుదలతో..



ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం వాంకిడికి చెందిన మొగిలి భూమన్న, పుష్ప దంపతులకు కుమారుడు ప్రతీక్, కుమార్తె ప్రవల్య. నిర్మల్‌లో తాపీమేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. 2011లో భూమన్న, 2013లో పుష్ప అనారోగ్యంతో మృతి చెందారు. ప్రతీక్, ప్రవల్య బాధ్యతను ఆదిలాబాద్‌లోని రాంపూర్‌కు చెందిన అమ్మమ్మ- తాతయ్య ఇందూర్ భాగిర్త- చిన్నయ్య, వాంకిడిలో నివాసం ఉండే నానమ్మ- తాతయ్య మొగిలి లక్ష్మి- సాయన్న తీసుకున్నారు. ప్రవల్య 1-6 తరగతులు నిర్మల్‌లో, 6-10 తరగతులు ఆదిలాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో, అదే గురుకులంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)లో మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. అనంతరం డిగ్రీ నిర్మల్‌లోని మహిళా గురుకులంలో చేరారు. బీజెడ్‌సీలో చేరి ఇక్కడ చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటూ చదువే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. ఒడిశాలోని కళింగ యూనివర్సిటీలో నిర్వహించిన ఫెలోషిప్‌కు ఎంపికై డిసెంబరు 11-16 వరకు 'సమాచార నైపుణ్యాల పెంపు' అనే అంశంపై తర్ఫీదు పొందారు. ఎంఏ(ఎడ్యుకేషన్) కోర్సుతో మంచి భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నానని ఆమె చెప్పారు. విద్యార్థిని అన్నయ్య ప్రతీక్ ప్రస్తుతం డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి..




ముథోల్ మండలం చించాల గ్రామానికి చెందిన పాక్రె సాయిరాం-జైశీల దంపతుల ఏకైక కూతురు రాధిక. పదో తరగతి వరకు భైంసాలో, మాధ్యమిక విద్యను నిర్మల్‌లోని ఓ ప్రైవేటు విద్యాలయంలో చదివారు. డిగ్రీలో ఎంజెడ్‌సీలో మహిళా గురుకులంలో ప్రవేశం పొందారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని కళ్లారా చూసిన రాధిక ఎప్పటికైనా మంచి హోదాలో ఉండాలని చదివే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. ప్రిన్సిపల్, అధ్యాపకుల సూచనలు, సలహాలతో, సొసైటీ అందించే ప్రోత్సాహంతో తనదైన లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంఏ(ఎడ్యుకేషన్) సీటు సంపాదించారు. భవిష్యత్తుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా విద్యాభివృద్ధిలో క్రియాశీలకమన్న విషయాన్ని గుర్తించి అందులో చేరేందుకు ఎంతో కష్టపడ్డానని విద్యార్థిని చెప్పారు. విద్యాలయాల పరిరక్షణాధికారి కావాలన్నదే ముఖ్య ధ్యేయమని విద్యార్థిని రాధిక అంటున్నారు.

31/3/2024

## కళాశాలలో కార్యశాల

**నిర్మల్ అర్బన్:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల శనివారం నిర్వహించారు. న్యాక్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం జరిపిన ఈ కార్యశాలకు నిర్మల్, భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు వి.మధు, జి.సుదర్శన్ హాజరయ్యారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, సమన్వయకర్తలు శ్వేత, సుమలత, అధ్యాపకులు పాల్గొన్నారు.



నిర్మల్ అర్బన్: విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలను తిలకిస్తున్న ప్రధానాచార్యుడు హుస్సేనప్ప

**నిర్మల్ అర్బన్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బుధవారం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల, విజయ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు వివిధ ప్రదర్శనలిచ్చారు. డిగ్రీ కళాశాలలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా జ్యోతిబా ఫులే గురుకుల డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు హుస్సేనప్ప హాజరై తిలకించారు. ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, అకడమిక్ సమన్వయకర్త స్వప్న, కార్యక్రమ సమన్వయకర్త శ్వేత, సైన్స్ శాఖ అధ్యక్షురాలు సుమలత, నీత, స్పందన పాల్గొన్నారు.

29/2/2024

11/4/2024



అందజేసిన ట్యాబ్‌లతో విద్యార్థినులు, ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

# విద్యార్థినులకు ట్యాబ్‌ల అందజేత

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. బుధవారం స్థానిక విద్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోగ్రాం మేనేజర్ వంశీ హాజరై 30 మందికి వీటిని సమకూర్చారని చెప్పారు. నేటి రోజుల్లో మారుతున్న విద్యావిధానం నేపథ్యంలో పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని వీటిని అందజేశారని వెల్లడించారు. అంతకుముందు ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు సుమలత, వీణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

**నిర్మల్ అర్బన్:** ఇష్టంతో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఆర్వో భుజంగరావు అన్నారు. బుధవారం నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. భూగర్భగనుల శాఖ ఇన్‌స్పెక్టర్ కాంబ్లీ ఆనంద్, ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

25/4/2024

ప్రభ 14/02/2024

చిన కుటుంబికులు వైద్యం కోసం

# మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో విజ్ఞానయానం

నిర్మల్ రూరల్ , ఫిబ్రవరి 14 (ప్రభ న్యూస్): నిర్మల్ పట్టణంలోని మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో విజ్ఞానయానం అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేశ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో సైన్సు ఎంత అభివృద్ధిచెందిందో అంతే స్థాయిలో ప్రజలలో మూఢనమ్మకాలు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ మూఢనమ్మకాలు పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరిలో పెరుగుతుండడం విచారకరమని ఆయన అన్నారు. దేశలో సైన్సు, సైంటిఫిక్ టెంపర్‌ను దెబ్బతీస్తున్న పాలకులు, రాజ్యమేలుతున్న తరుణంలో వైజ్ఞాన దృక్పథాన్ని ప్రచారం చేయడమే ఈ విజ్ఞానయానం లక్ష్యమని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న విజ్ఞాన దర్శిని వ్యవస్థాపక అధ్యక్షులు రమేశ్

ఇందులో విజ్ఞాన దర్శిని సభ్యులు శోభారాణి, మహమ్మద్ అలీ, మహేశ్, చిట్టిబోయినలు, వండర్ సైన్సు షోను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

22/12/2022 Thursday







# పఠనాసక్తితో ప్రతిభ

పత్రికా పఠనంతో మేధస్సుతోపాటు ప్రతిభ పెరుగుతుందని, పఠనాసక్తిని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ జి.రజిని విద్యార్థులకు సూచించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్మల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రతిభా పోటీలను నిర్వహించారు. పి.వైశాలి(ప్రథమ), బి.మనీష(ద్వితీయ), బి.సౌజన్య(తృతీయ)లకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు శ్వేత, మమత, ఈశ్వరమ్మ, వసుమతి, నీత వ్యవహరించారు. **- న్యూస్‌టుడే, నిర్మల్ అర్బన్**

# నాణ్యమైన సేవలు వినియోగదారుల హక్కు



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి అజేశ్‌కుమార్

**నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:** నాణ్యమైన సేవలను పొందడం వినియోగదారుల కనీస హక్కు అని సీనియర్ సివిల్ జడ్జి కె. అజేశ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఏ వస్తువు కొనుగోలు చేసినా తప్పకుండా రసీదు పొందాలన్నారు. సేవల్లో లోపమున్నా, నాణ్యత బాగాలేకపోయినా, నిర్దేశిత సమయంలోపు ఏదైనా నష్టం వాటిల్లినా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేసి న్యాయం పొందే అవకాశముంటుందని చెప్పారు. వంటగది, నిల్వకేంద్రాన్ని తనిఖీ చేశారు. భోజనం, ఇతర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీజీ ఆర్డీసీ సెట్- 24 కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కె.రాజలింగం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎ.లింగాగౌడ్, న్యాయవాదులు నివేదిత, మధుకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

16/3/2024

సహాయ కమిషనర్ సిద్ధ పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



7/02/2024

ఉత్తమ విద్య..

# సొంత భవనానికి నిరీక్షణ

- స్థల కేటాయింపుతో సరి.. ముందడుగు లేని వైనం
- ఇదీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల పరిస్థితి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే: ఇక్కడ చదివే విద్యార్థినుల్లో పేద, మధ్యతరగతికి చెందిన వారే ఎక్కువ. ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ విద్యాబోధన అందిస్తూ, వారి బవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు అధ్యాపకులు. విద్యాభ్యాసం చేసిన వారు పలు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించారు. అలాంటి గురుకులం ఏళ్లు గడుస్తున్నా.. సొంత భవనానికి నోచుకోకపోవడంతో ఇరుకు గదుల్లో ఇబ్బందుల మధ్య చదువుకునే పరిస్థితి నెలకొంది. పక్కా భవనం కోసం స్థల కేటాయింపు జరిగి నాలుగేళ్లవుతున్నా ఇప్పటి వరకు పురోగతి లేని వైనం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలది. సమస్యపై ప్రధానాచార్యులు, అధ్యాపకులు, సిబ్బంది పలుమార్లు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించినా ప్రయోజనం లేదు.



అద్దె భవనంలో కొనసాగుతున్న కళాశాల

## ఏళ్లు గడుస్తున్నా..

సొంత భవనం నిర్మాణం కోసం 3-4 ఏళ్ల క్రితం సారంగాపూర్ మండలం చించోలి(బి) మహిళా ప్రాంగణం సమీపంలో ఆరు ఎకరాలు కేటాయించారు. ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదు. ప్రస్తుతం కొనసాగిస్తున్న భవనానికి నెలకు సుమారు రూ.2.20 లక్షల అద్దె వెచ్చిస్తున్నారు. ఇక్కడ కొనసాగిస్తుండడం దాదాపు మూడేళ్లవుతుంది. దాదాపు ఏడేళ్ల కాలంలో అద్దె రూపంలో రూ.1.40 కోట్లు వెచ్చించారు. ఆ మొత్తంతో ఓ దశలో కొంత వరకు భవనమయ్యేది. కళాశాల నిర్వహణకు 40-50వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భవనం అవసరం. ప్రస్తుతం కొనసాగుతున్నది 20వేల చదరపు అడుగుల లోపే ఉంటుంది. పెద్ద భవనం అందుబాటులో లేక ఆ ఇరుకైన గదులనే తరగతి, వసతిగా వినియోగించుకుంటున్నారు. కిచెన్ సైతం సరిపడా లేకపోవడంతో తరగతుల వారీగా పంపించి అల్పాహారం, భోజనం అందిస్తున్నారు. విద్యార్థినుల విద్యాభ్యున్నతికి సొసైటీ ఆధ్వర్యంలో అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నా.. భవనం అందుబాటులోకి రాకపోవడంతో పలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈవిషయంపై తగిన చర్యలు తీసుకుని, నిర్మాణం కోసం అవసరమైన నిధులు కేటాయించి వచ్చే విద్యాసంవత్సరానికైనా అందుబాటులోకి తెచ్చేలా చొరవ చూపాలని ప్రిన్సిపల్, బోధకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు, పోషకులు కోరుతున్నారు.

## అతి తక్కువ కాలంలోనే..

డిగ్రీ కళాశాల 2016-17 విద్యాసంవత్సరంలో జిల్లాకు మంజూరవ్వగా మొదట సోన్ మండలం లెఫ్ట్‌పోచంపాడ్ గురుకుల బాలికల విద్యాలయంలో కొన్ని నెలలు కొనసాగించారు. అనంతరం నిర్మల్‌లోని రెండు చోట్లకు మార్చారు. ప్రస్తుతం నిర్మల్‌లోని ఓ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ బీఎస్సీ ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, బీజెడ్‌సీ, ఎంజెడ్‌సీ, బీకాం జనరల్, కంప్యూటర్, బీఏ కోర్సులు అందిస్తున్నారు. ఒక్కో గ్రూపులో 40 మంది విద్యార్థినులకు ప్రవేశం కల్పిస్తున్నారు. ఇక్కడ విద్యాభ్యాసం చేసిన పలువురు విద్యార్థినులు ఆయా రంగాల్లో ఉత్తమ స్థానాల్లో ఉన్నారు. అలాగే విషయ నిపుణులతో ఉన్నత విద్యాభ్యాసంతో కలిగే ప్రయోజనాలు, తదితర వాటిపై రెండేళ్ల నుంచి టాస్క్ బృందం ద్వారా తరగతులు బోధిస్తున్నారు. ఐసెట్, పీజీ, బీఎడ్ తదితర పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే వారి కోసం అధ్యాపకులు ఒక పక్క రోజు వారీ తరగతులతో పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కలిగిన వారికి ఇచ్చే సీఏటీ, లైఫ్ స్కిల్, జేఏఏఎం, డేటాసైన్స్ వంటి తదితర ప్రత్యేక శిక్షణకు ఇక్కడి విద్యార్థినులు ఏటా ఎంపికవుతున్నారు. నాణ్యమైన విద్యాబోధనతో అతి తక్కువ ఏళ్లలోనే కళాశాలలో ప్రవేశం కోసం పెద్ద ఎత్తున పోటీ పెరిగింది.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం


**నిర్మల్ అర్బన్:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నిర్మల్, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నిర్మల్ కళాశాల ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు ప్రకటనలో తెలిపారు. నిర్మల్‌లో గణాంక శాస్త్రం (స్టాటిస్టిక్స్), ఇచ్చోడలో రసాయన, భౌతిక, గణితశాస్త్రం, కంప్యూటర్ సైన్స్, మైక్రోబయోలజీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ ఉత్తీర్ణత, బోధనానుభవం, నెట్, సెట్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. అర్హత కలిగిన వారు దరఖాస్తు పత్రంతో పాటు, నిజ, జిరాక్స్ ధ్రువపత్రాలతో సంబంధిత కళాశాలల్లో ఈ నెల 31న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రాతపరీక్ష, డెమో, ముఖాముఖికి హాజరు కావాలని సూచించారు.

28/7/2023

8/7/2023


# విధులు నిర్వర్తిస్తూ.. సాహితీ సేవలో తరిస్తూ..

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక కళ దాగి ఉంటుంది. చిన్నతనంలో ఏర్పడిన అభిరుచి వారు ప్రభుత్వ విధుల్లో చేరినా వదలకుండా సాహితీసేవలో ముందుకు సాగుతున్నారు పలువురు. వివిధ కళారంగంలో రాణిస్తూ, సేవలను గుర్తించి ప్రముఖులచే ప్రశంసలు సైతం అందుకుంటున్నారు.




ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు రాసిన పుస్తకాలు

## గురుతర బాధ్యతలు నిర్వర్తిస్తూనే..



కవితలు రాస్తున్న వెంకటేశ్వర్లు

నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎర్రోజు వెంకటేశ్వర్లుకు సాహిత్యం అంటే ఎంతో మక్కువ. రాజన్నసిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, కందికట్కూర్ గ్రామానికి చెందిన ఈయన విద్యాభ్యాసం పూర్తిగా ప్రభుత్వ విద్యాలయాల్లోనే సాగింది. ఇంటర్‌లో ఉన్న సమయంలో కవితలపై ఆసక్తి పెరిగింది. 1990లో ఎంఏ తెలుగు చేసే సమయంలో వచన కవిత్వంపై మక్కువ పెంచుకున్నారు. అప్పుడు మొదలైన అభిరుచి ఉన్నత విధులు చేపడుతున్నా.. ఖాళీ సమయంలో కవితలు రాస్తున్నారు. విద్యార్థులకు సంబంధించిన ప్రబోధాంశాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక పరిణామాలు, అవినీతి నిర్మూలన, ఉపాధ్యాయుల విశిష్టత, అంతరించిపోతున్న కులవృత్తులు వంటి వాటిపై రచనలు చేయడంలో ప్రత్యేకత. ఇప్పటి వరకు రెండు పుస్తకాలు ప్రచురితమవ్వగా, మరో మూడు ముద్రణకు సిద్ధమవుతున్నాయి. విధి నిర్వహణ, కవిగా, సామాజిక సేవలకుగాను పలు పురస్కారాలు పొందారు.



గీసిన చిత్రం

23/06/2023

ఆంధ్రప్రభ | 5
epaper.prabhanews.com

# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు




కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ

నిర్మల్ రూరల్, జూన్ 22 (ప్రభన్యూస్)

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో సందర్భంగా తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ పురుషోత్తమచారి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన గురుకుల కళాశాలలో చదివి ఉన్నత స్థానాలను పొందాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివిన చాలా మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, ఏడీఈ రంగస్వామి, ఏఈ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 5 : విద్యార్థులు చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని షీటీం ఎస్ఐ సుమాంజలి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం నిర్మల్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై దాడులు, ఈవ్‌టీజింగ్‌లు జరిగితే వెంటనే కళాశాల ప్రిన్సిపాల్‌కు గానీ డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. విద్యా ర్థులకు వుమెన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, షీటీంను ఎలా సంప్రదించాలి, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. షీటీం సభ్యులు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

5/12/2023.

23/9/2023

# ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ ప్రవేశాలు

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే :** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం ఖాళీగా ఉన్న సీట్లకు అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. మాధ్యమిక విద్య ఉత్తీర్ణులైన వారు బీఎస్సీ ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంజెడ్‌సీ, బీకాం(సీఏ), బీఏ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. వీటి కోసం తక్షణ ప్రవేశం కోసం ఎస్సీ విద్యార్థినులు పదో తరగతి, ఇంటర్ మెమోలు, కులం, ఆదాయ ధ్రువ పత్రాలు, దోస్త్ రిజిస్ట్రేషన్ ఐడీతో దరఖాస్తులు సమర్పించాలని వివరించారు. మరిన్ని వివరాల కోసం 70131 44520ను సంప్రదించాలని కోరారు.

పట్టిక ప్రకారం భోజనం అందించాలని అన్నారు.

## క్షేత్ర సందర్శన

**నిర్మల్ అర్బన్:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా నిర్మల్ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఇండస్ట్రియల్ క్షేత్రసందర్శన చేపట్టారు. శనివారం నిజామాబాద్‌లోని కాకతీయ శాండ్‌బాక్స్ ఎన్‌జీవో, ఐటీ టవర్‌ను సందర్శించారు. కంపెనీ వివరాలు, ఉద్యోగ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ శాండ్‌బాక్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమలత, వీణ, వసుమతి, వనజ, అన్నపూర్ణ, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఎన్ఎఎసి అస్సెస్మెంట్ అండ్ అక్రిడేషన్ వర్క్ షాప్



నిర్మల్ నేటి వార్త ప్రతినిధి,మార్చి 30.

ఎన్ఎఎసి అస్సెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం ఒకరోజు వర్క్ షాప్ ని నిర్మల్ పట్టణంలోని స్థానిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజీలో నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ని నిర్వహించడానికి బైంసా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి డాక్టర్. వి.మధు , అసోసియేట్ ప్రొఫెసర్ ఇన్ బోటనీ ,జి .సుభాష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ ఇంగ్లీష్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నుండి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ ఎస్ డబ్ల్యూ ఆర్ డి సి (నిర్మల్) ప్రిన్సిపాల్ సర్ ఇ. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డి . మమత , ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ కే . శ్వేత ,జి . సుమలత( ప్రోగ్రాం కోఆర్డినేటర్) అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఐటి టవర్ ను సందర్శించిన విద్యార్థినులు




నేటి వార్త నిర్మల్ ప్రతినిది.మార్చి 30.

ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా నిర్మల్ జిల్లా తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు నిజామాబాద్ కాకతీయ శాండ్ బాక్స్ యన్.జి.ఓ ను, ఐటి టవర్ ను సందర్శించి కంపెనీ వివరాలు ఉద్యోగ అవకాశాల గురించి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కళాశాలకు కాకతీయ శాండ్ బాక్స్ సంస్థకు యం.ఓ.యు కుదుర్చుకున్నటు కళాశాల ప్రిన్సిపల్ ఇ. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విజిట్ లో కంప్యూటర్ సైన్స్, మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ అధ్యాపకులు డా. జి.సుమలత, యస్.వీణ, డా.జి.వసుమతి, జి.వనజ, ఇ.అన్నపూర్ణ, ఆర్.లావణ్య పాల్గొన్నారు.

తదితరులు ఉన్నారు.

నిర్మల్ జిల్లా కవులు, కళాకారులు అభినందనలు


## విద్యార్థులకు ఉచితంగా ఇన్ఫోసిస్ ట్యాబ్లెట్ల పంపిణీ



టాబ్లెట్లను అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 10 (ప్రభన్యూస్)

తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రోగ్రాం మేనేజర్ వంశీ ముత్యపు కళాశాలకు 30 శాంసంగ్ టాబ్లెట్లను ఇన్ఫోసిస్ కంపెనీ తరపున ఉచితంగా అందజేశారు. డిజిటల్ లిటరసీ గ్రామీణ ప్రాంతాల్లో , ప్రభుత్వ కళాశాలల్లో విస్తరింపజేయడం కోసం ఇన్ఫోసిస్ కంపెనీ గ్రామీణఫ గురుకుల విద్యాలయాల్లో టాబ్లెట్లను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా ఈ కళాశాలకు అందించారు. అనంతరం వంశీ స్ప్రింగ్ బోర్డు ద్వారా డిజిటల్ లిటరసి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ స్వప్న, కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు డాక్టర్ సుమలత, ఎస్‌వీణ, అన్నపూర్ణ తదితరులు ఉన్నారు.



కాష్

వారం నూతన
ప్రారంభించారు.
మని, రైతులకు
కు మార్చడం
టీసీ శ్రీనివాస్‌రె
డ్డి, సతీష్‌రెడ్డి,
పాల్గొన్నారు.



## బీజేపీ

## సభ్యు

నిర్మ

బీజేపీ పార్టీ బీసీ మో
రాష్ట్ర కార్యవర్గసభ్యు
ఆకుల కార్తీక్‌ను
మించినట్లు బీజేపీ
అధ్యక్షులు అం
మార్‌రెడ్డి పేర్కొన
అనంతరం ఆయ
శాలువ, పూలమా
సత్కరించారు.
మాట్లాడుతూ తన
నియమించినందుకు
తెలిపారు. బీజేపీ ప
చేస్తానన్నారు. రాష
చేస్తానన్నారు. ఈ
సామ రాజేశ్వర్‌రెడ్డి
అర్జున్, కొండాజీ

ఈనాడు

నిర్మల్

గురువారం ఏప్రిల్ 11, 2024




అందజేసిన ట్యాబ్‌లతో విద్యార్థినులు, ప్రిన్సిపల్, సంస్థ ప్రతినిధులు

## విద్యార్థినులకు ట్యాబ్‌ల అందజేత

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేశారు. బుధవారం స్థానిక విద్యాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఇన్ఫోసిస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రోగ్రాం మేనేజర్ వంశీ హాజరై 30 మందికి వీటిని సమకూర్చారని చెప్పారు. నేటి రోజుల్లో మారుతున్న విద్యావిధానం నేపథ్యంలో పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని వీటిని అందజేశారని వెల్లడించారు. అంతకుముందు ట్యాబ్‌ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు సుమలత, వీణ, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ ట్యాబ్లెట్ల ఉచిత పంపిణీ

చార్మినార్ ఎక్స్ ప్రెస్, నిర్మల్ జిల్లా
న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 10,



తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇన్ఫోసిస్ ప్రోగ్రాం మేనేజర్ వంశీ ముత్యపు కళాశాలకు 30 శాంసంగ్ టాబ్లెట్లను ఇన్ఫోసిస్ కంపెనీ తరపున ఉచితంగా అందించారు. డిజిటల్ లిటరసీని గ్రామీణ ప్రాంతాల్లో, గవర్నమెంట్ ప్రభుత్వ కళాశాలలో విస్తరింప చేయడం కోసం ఇన్ఫోసిస్ కంపెనీ గ్రామీణ గురుకుల విద్యాలయాల్లో టాబ్లెట్స్ ప్రదానం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ కళాశాలకు అందించారు.అంతేకాక వంశీ గారు స్ప్రింగ్ బోర్డ్ ద్వారా డిజిటల్ లిటరసీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. దీనిలో ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి స్వప్న, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు డాక్టర్ సుమలత ఎస్. వీణ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.




Nirmal, 10.04.2024, Press media by Mohammed Muqeemuddin. The Infosys company distributed 30 SAMSUNG tablets to Telangana Social welfare Residential Degree college to strengthen the digital literacy and skills for the graduate students.. As part of this program the the program manager Mr. Vamshi Muthyapu came to the college and distributed the tabs to students and also given a session on digital literacy through springboard. The principal Sri E. Venkateshwarlu, vice principal Dr. P. Swapna, Computer Science faculty Dr. G. Sumalatha, S. Veena and E. Annapurna attended the programme.

## కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు

**నిర్మల్ అర్బన్:** ఇష్టంతో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని డీఆర్వో భుజంగరావు అన్నారు. బుధవారం నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. భూగర్భగనుల శాఖ ఇన్‌స్పెక్టర్ కాంబ్లీ ఆనంద్, ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

RNI : TELTEL12208
చార్మినార్ ఎక్స్‌ప్రెస్

# గురుకుల డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం

చార్మినార్ ఎక్స్ ప్రెస్, నిర్మల్ జిల్లా న్యూస్ ప్రతినిధి, ఏప్రిల్ 24,



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా నిర్మల్ డిప్యూటీ కలెక్టర్ వి .భుజంగరావు విచ్చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి,కార్యక్రమాన్ని ప్రారంభించినారు.తర్వాత విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్ట్స్ కానీ, సైన్స్ గానీ సబ్జెక్టు ను అవగాహన చేసుకుని లోతుగా చదివినట్లయితే అవకాశాలు సులభంగా వస్తాయని ఉద్బోధించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకొని ప్రైవేట్ రంగంలో ఉన్నటువంటి వివిధ ఉద్యోగాలను పొందవచ్చని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు సమాజాన్ని అవగాహన చేసుకుంటే జీవితంలో వచ్చే ఒడిదుడుకులను సులభంగా అధిగమించవచ్చని తెలిపారు. నేను కూడా గ్రామీణ ప్రాంతంలో చదువుకొన్నానని, ఈ స్థాయికి రావడానికి ప్రభుత్వ విద్యాలయాలే కారణమని వివరించారు. గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని,మంచి ఉద్యోగాలను పొందాలని సూచించినారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు,తరగతిలో మొదటి ర్యాంకు సంపాదించిన విద్యార్థులకు బహుమతులను డిప్యూటీ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ గురుకులంలో చదివి మైనింగ్ డిపార్ట్మెంట్లో రాయల్టీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న కాంబ్లీ ఆనంద్ గౌరవ అతిథిగా వచ్చి, నేను ఈ స్థాయికి రావడానికి గురుకుల గురువుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు. ముప్పది సంవత్సరాల క్రిందట ఆసిఫాబాద్ లో మీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మా గురువు, వారి మోటివేషన్ వల్లనే నేను ఈ స్థాయికి వచ్చానని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య విద్యార్థులకు తెలియజేశారు. దీనిలో ప్రిన్సిపాల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం ఏర్పరచుకొని దానికి తగిన ప్రణాళికలు వేసుకుని ఉన్నత స్థానానికి ఎదగాలని ఉద్బోధించారు. తర్వాత అతిథులను ప్రిన్సిపాల్ ,స్టాఫ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.స్వప్న కే. శ్వేత ఈశ్వరమ్మ , నీత, మమత, సరిత శ్రావణి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



## కళాశాలలో కార్యశాల

**నిర్మల్ అర్బన్:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల శనివారం నిర్వహించారు. న్యాక్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం జరిపిన ఈ కార్యశాలకు నిర్మల్, భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు వి.మధు, జి.సుదర్శన్ హాజరయ్యారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, సమన్వయకర్తలు శ్వేత, సుమలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టిక ప్రకారం భోజనం అందించాలని అన్నారు.

## క్షేత్ర సందర్శన

**నిర్మల్ అర్బన్:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా నిర్మల్ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఇండస్ట్రియల్ క్షేత్రసందర్శన చేపట్టారు. శనివారం నిజామాబాద్‌లోని కాకతీయ శాండ్‌బాక్స్ ఎన్‌జీవో, ఐటీ టవర్‌ను సందర్శించారు. కంపెనీ వివరాలు, ఉద్యోగ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ శాండ్‌బాక్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమలత, వీణ, వసుమతి, వనజ, అన్నపూర్ణ, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

ర్లకు శనివారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. మార్చినెలలో చేపట్టనున్న కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, పిల్లల బరువులు, ఎత్తులు తీయాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు పట్టిక ప్రకారం భోజనం అందించాలని అన్నారు.

## క్షేత్ర సందర్శన

**నిర్మల్ అర్బన్:** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా నిర్మల్ డిగ్రీ కళాశాల తృతీయ సంవత్సరం విద్యార్థినులు ఇండస్ట్రియల్ క్షేత్రసందర్శన చేపట్టారు. శనివారం నిజామాబాద్‌లోని కాకతీయ శాండ్‌బాక్స్ ఎన్‌జీవో, ఐటీ టవర్‌ను సందర్శించారు. కంపెనీ వివరాలు, ఉద్యోగ అవకాశాలను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ శాండ్‌బాక్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు సుమలత, వీణ, వసుమతి, వనజ, అన్నపూర్ణ, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులివ్వాలి

**సోన్:** అంగన్‌వాడీ టీచర్లను శ్రమదోపిడీ చేయవద్దని, వారికి వేసవి సెలవులు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్, ఏఐటీయూసీ రాష్ట్రకార్యదర్శి ఎస్. విలాస్ కోరారు. మండలంలోని సంగెం

**తప్పుడు ప్రచా**

**నిర్మల్ పట్టణం**
శాఖ స్థలాన్ని ఆ
బాధిత కుటుంబ
రిని శనివారం
న్యాయం చేయ
నారాయణసింగ్

**ఉద్యోగులకు**

**నిర్మల్ పట్ట**
పొందిన కంట్రో
డిపో కార్యాలయ
డారు. డిపో
విశ్రాంత డిప్యూ

**బీఎల్‌వోల**

**ఖానాపూర్**
శనివారం తప
ఈ సందర్భంగ
వారికి ఇంటివ

# సమాజానికి ఉపయోగపడే రచనలు చేయాలి

**నిర్మల్ పట్టణం, న్యూస్ టుడే:** రచనలు, కవిత్వం ఏదైనా సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. పి. వెంకటేశ్వర్లు సంపాదకత్వంలో వచ్చిన బాల మందారాలు కథా సంకలనాన్ని శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అనూష, వర్ష రాసిన కథలు అందులో ప్రచురితమవ్వడాన్ని అభినందించారు. భవిష్యత్తులో గొప్ప రచయితలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, అధ్యాపకురాలు శ్రావణి పాల్గొన్నారు.



సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

ఈనాడు
epaper.eenadu.net

# వెల్లివిరిసిన విద్యాకుసుమాలు

- కష్టపడి చదివి.. ఉన్నత విశ్వవిద్యాలయానికి ఎంపికై..

**నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే:** సాధించాలనే తపన ఉంటే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని నిరూపించారు ఈ విద్యార్థినులు. పేద, మధ్యతరగతి కుటుంబానికి చెందిన వారైనా.. చదివే ధ్యేయంగా ముందుకెళ్లారు. నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు మొగిలి ప్రవల్య, పాత్రె రాధిక ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఒక్కటైన అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీలో పీజీ కోర్సుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో గత ఏడాది డిసెంబరు 24న పోటీ పరీక్ష నిర్వహించగా అందులో అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ ఏడాది జనవరి 17న చేపట్టిన ఆన్‌లైన్ ముఖాముఖిలోనూ తమదైన ప్రతిభాపాటవాలతో బెంగళూరులో ఎంఏ(ఎడ్యుకేషన్) సీటు సాధించారు. సొసైటీ ప్రోత్సాహం, ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఇచ్చే శిక్షణ, సూచనలు, సలహాలతో వారు సాధించి గురుకులంలో తమదైన ప్రత్యేకతను చాటుకున్నారు.

## పట్టుదలతో..



ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం వాంకిడికి చెందిన మొగిలి భూమన్న, పుష్ప దంపతులకు కుమారుడు ప్రతీక్, కుమార్తె ప్రవల్య. నిర్మల్‌లో తాపీమేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగించేవారు. 2011లో భూమన్న, 2013లో పుష్ప అనారోగ్యంతో మృతి చెందారు. ప్రతీక్, ప్రవల్య బాధ్యతను ఆదిలాబాద్‌లోని రాంపూర్‌కు చెందిన అమ్మమ్మ- తాతయ్య ఇందూర్ భాగిర్త- చిన్నయ్య, వాంకిడిలో నివాసం ఉండే నానమ్మ- తాతయ్య మొగిలి లక్ష్మి- సాయన్న తీసుకున్నారు. ప్రవల్య 1-6 తరగతులు నిర్మల్‌లో, 6-10 తరగతులు ఆదిలాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో, అదే గురుకులంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ)లో మాధ్యమిక విద్యను పూర్తి చేశారు. అనంతరం డిగ్రీ నిర్మల్‌లోని మహిళా గురుకులంలో చేరారు. బీజెడ్‌సీలో చేరి ఇక్కడ చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటూ చదువే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. ఒడిశాలోని కళింగ యూనివర్సిటీలో నిర్వహించిన ఫెలోషిప్‌కు ఎంపికై డిసెంబరు 11-16 వరకు 'సమాచార నైపుణ్యాల పెంపు' అనే అంశంపై తర్ఫీదు పొందారు. ఎంఏ(ఎడ్యుకేషన్) కోర్సుతో మంచి భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నానని ఆమె చెప్పారు. విద్యార్థిని అన్నయ్య ప్రతీక్ ప్రస్తుతం డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

## వ్యవసాయ కుటుంబం నుంచి..



ముధోల్ మండలం చించాల గ్రామానికి చెందిన పాత్రె సాయిరాం-శైలజ దంపతుల ఏకైక కూతురు రాధిక. పదో తరగతి వరకు భైంసాలో, మాధ్యమిక విద్యను నిర్మల్‌లోని ఓ ప్రైవేటు విద్యాలయంలో చదివారు. డిగ్రీలో ఎంజెడ్‌సీలో మహిళా గురుకులంలో ప్రవేశం పొందారు. తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని కళ్లారా చూసిన రాధిక ఎప్పటికైనా మంచి హోదాలో ఉండాలని చదివే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. ప్రిన్సిపల్, అధ్యాపకుల సూచనలు, సలహాలతో, సొసైటీ అందించే ప్రోత్సాహంతో తనదైన లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటి ఎంఏ(ఎడ్యుకేషన్) సీటు సంపాదించారు. భవిష్యత్తుకు ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యంగా విద్యాభివృద్ధిలో క్రియాశీలకమన్న విషయాన్ని గుర్తించి అందులో చేరేందుకు ఎంతో కష్టపడ్డానని విద్యార్థిని చెప్పారు. విద్యాలయాల పరిరక్షణాధికారి కావాలన్నదే ముఖ్య ధ్యేయమని విద్యార్థిని రాధిక అంటున్నారు.

Date : 19/02/2024 EditionName : TELANGANA( NIRMAL ) PageNo : 02

Estd. 1938
ఆంధ్రప్రభ
www.prabhanews.com
Journalism first!

# బాల మందారాలు కథా సంకల్పాన్ని ఆవిష్కరించిన మంత్రి అల్లోల

నిర్మల్ టౌన్, మే 13 (ప్రభన్యూస్)
నిర్మల్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పి.వెంకటేశ్వర్లు సంపాదకత్వంలో వచ్చిన బాలమందారాలు అనే కథా సంకలనాన్ని రాష్ట్రమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు రాసిన కథలు సమాజంలోని సమస్యలకు అద్దం పట్టేలా ఉన్నాయని అన్నారు. సమాజానికి ఉపయోగపడే రచనలు చేస్తూ భవిష్యత్తులో గొప్ప రచయితలుగా ఎదుగాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపల్, సిబ్బంది, కళాశాల విద్యార్థులుమంత్రికి



బాల మందారాలు కథా సంకల్పాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎర్రోజు వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, అధ్యాపకురాలు శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

చేసిన కార్యక్రమంలో గ్రీన్ క్రాప్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ప్రశంసించారు. మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవదాస్, పురపాలిక పర్యావరణ ఇంజనీర్ ఎం.డి. అజారుద్దీన్, గ్రీన్‌క్రాప్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో కార్యశాల

**నిర్మల్ అర్బన్:** నిర్మల్‌లోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కార్యశాల శనివారం నిర్వహించారు. న్యాక్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కోసం జరిపిన ఈ కార్యశాలకు నిర్మల్, భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆచార్యులు వి.మధు, జి.సుదర్శన్ హాజరయ్యారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ మమత, సమన్వయకర్తలు శ్వేత, సుమలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఐఎంఏ కార్యవర్గం ఎన్నిక

**నిర్మల్ పట్టణం:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) నిర్మల్ శాఖ నూతన కార్యవర్గాన్ని సమాచార ప్రతినిధి డా. ఉప్పు కృష్ణంరాజు శనివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా డా. మురళీధర్ ప్రధాన

# గణిత విభాగంలో వసుమతికి ఓయూ డాక్టరేట్



**ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే:** ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలో గండమల్ల వసుమతి డాక్టరేట్ సాధించారు. ప్రొ. జె. ఆనంద్ పర్యవేక్షణలో 'న్యూమరిక్ స్టడీ ఆఫ్ ఎంహెచ్‌డీ హీట్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ నానోఫ్లూయిడ్' అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన గ్రంథాన్ని పరిశీలించిన అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు.

# చితిదీపాలు

చర్చల పేరుతో నాటకాలాడుతూనే
కంటికి రెప్పలా కాపాడే జవాన్లను దొంగదెబ్బ తీసింది చైనా
నీతులు చెప్తూ గోతులు తీస్తుంది
దాని రాజ్యాల ఆక్రమణ అనకొండలా పెరిగిపోతుంది
పాములెప్పుడైనా చీమల చేతికి చిక్కవలిసిందే
మా సైనికులే నీకు తగిన శాస్తి చేస్తారు
గాల్వాన్ లోయలో ప్రాణాలు అర్పించిన
అమరజవాన్లకు నీరాజనం.

– రచన **మైత్రి,**
బి.ఎస్సి. ఎం.పి.సి., ద్వి



# చట్టాలపై అవగాహన అవసరం

**నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:** అందుబాటులో ఉన్న చట్టాలపై అవగాహన పెంచుకుంటే అవసరమైన సమయంలో వాటిని వినియోగించుకోవడం సులభమవుతుందని న్యాయ సేవాసంస్థ చైర్మన్, ఏడో జిల్లా అదనపు న్యాయమూర్తి హరీష అన్నారు. జిల్లాకేంద్రంలోని గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం సాయంత్రం నిర్వహించిన జాతీయ న్యాయ సేవ దినోత్సవంలో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందకపోతే చట్టానికి లోబడి అర్హులకు లభించేలా న్యాయ సేవా సంస్థ సహకరిస్తుందన్నారు. ప్రిన్సిపల్ సుమలత, న్యాయవాదసంఘం అధ్యక్షుడు మల్లారెడ్డి, న్యాయవాదులు, విద్యార్థినులు పాల్గొన్నారు.




**మాట్లాడుతున్న ఏడో జిల్లా అదనపు న్యాయమూర్తి హరీష**

**సారంగాపూర్:** ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి అనూష అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండలం జామ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం, సారంగాపూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి భారత రాజ్యాంగం, చట్టాలను చదవాలన్నారు. మహిళా, బాలికల, విద్యా హక్కు, వినియోగదారుల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు న్యాయమూర్తి అనూషను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి, ప్రిన్సిపల్ రాగలత, ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, న్యాయవాదులు రాజు, నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**దస్తురాబాద్:** మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో మంగళవారం సఖీ సిబ్బంది ఆధ్వర్యంలో బాలికల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ చిత్రకళ, సఖీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఐ రవీందర్

# ... పోటీలు ప్రారంభం

**జామ్(సారంగాపూర్), న్యూస్‌టుడే :** మండలంలోని జామ్ గ్రామంలో బుధవారం క్రికెట్ పోటీలు ప్రారంభమ య్యాయి. స్థానిక ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న పోటీలు సాయినగర్ సమీపంలోని మైదానంలో జరుగుతున్నాయి. వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు తరలివచ్చారు. వేసవి తాపం నుంచి ఉపశమనం కోసం క్రీడా మైదానంలో షామియా నాలు, తాగునీరు ఏర్పాటు చేశారు. సుమారు వారం రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి.



క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

# ప్రతిష్ఠాత్మక టిస్ విశ్వవిద్యాలయానికి ఎంపిక

**నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే:** ప్రతిష్ఠాత్మకమైన టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) విశ్వవిద్యాలయానికి నిర్మల్ పట్టణానికి చెందిన విద్యార్థిని ఎంపికయ్యారు. స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం బీఎస్సీ బీజడ్‌సీ తృతీయ సంవత్సరం చదువుతున్న గాంధారి రోషిణి ఈ అర్హత సాధించారు. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన గంగన్న, సుగుణ దంపతుల కుమార్తె అయిన ఈమె గత జనవరిలో ఆన్‌లైన్ ఆధారంగా నిర్వహించిన రాత పరీక్షలో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ మేరకు ఫిబ్రవరిలో నిర్వహించిన వ్యక్తిగత ముఖాముఖి (ఇంటర్వ్యూ), వ్యక్తిగత ముఖాముఖి పరీక్షల్లోనూ రాణించి ఎంఏ (నేచురల్ రిసోర్సెస్, గవర్నెన్స్) కోర్సులో పీజీ సీటును సాధించారు. ముంబయి కేంద్రంగా నిర్వహిస్తున్న ఈ విశ్వవిద్యాలయానికి హైదరాబాద్‌లోనూ శాఖ ఉంది. ఇందులో సీటు సాధించేందుకు విపరీతమైన పోటీ నెలకొని ఉంటుంది. అందరినీ అధిగమించి మంచి మార్కులతో టిస్ విశ్వవిద్యాలయానికి ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ జగదీశ్‌చంద్ర సితార, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.



గాంధారి రోషిణి

# 25న నిర్మల్‌కు క...



నర్సాపూర్(జి)లో ఎరువుల దుకాణ...

# నాణ్యమైన ఎరువు...

# పై వంతెన ప్రమాదకరం

**సోన్, న్యూస్‌టుడే:** సోన్ మండ... చడం లేదు. ఆ రహదారి గుండా వెళ్లే గమనించకుండా వెళితే ప్రమాదం

# అర్హత సాధిస్తే.. అన్నీ ఉచితమే



నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే

90 శాతానికి పైగా ఫలితాలు, ఉత్తమ బోధకులు, క్రమం తప్పని ప్రణాళిక, పాఠ్యేతర అంశాల్లోనూ తర్ఫీదు, విద్యార్థుల ఆసక్తి, అభిరుచులకు అనుగుణంగా ఉన్నత విద్యావకాశాలకై ముందస్తు శిక్షణ.. ఇవన్నీ అక్కడ లభిస్తాయి. అలాగని అదేదో కార్పొరేట్, ప్రైవేటు కళాశాల అయ్యుండొచ్చనే అనుమానం అక్కర్లేదు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలనే. పైగా అన్నీ ఉచితం. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలతో దూసుకెళ్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతోంది గురుకుల మహిళా డిగ్రీ కళాశాల. ఈ కళాశాలలో సీటు సాధిస్తే సగం విజయం సాధించినట్లేనన్న ధీమా విద్యార్థినుల్లో వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న కోర్సులు, లభించే సౌకర్యాలను వివరిస్తూ 'న్యూస్‌టుడే' కథనం.








## దరఖాస్తు గడువు మే 25..

రెండేళ్ల మాధ్యమిక విద్య (ఇంటర్మీడియట్), తత్సమాన పరీక్ష పూర్తిచేసిన విద్యార్థులు ఎవరైనా తమకు నచ్చిన డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది. ఈనెల 25 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. www.tswreis.in, www.tgugcet.cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో పేర్లను నమోదు చేసుకోవాలి. రూ.100 రిజిస్ట్రేషన్ రుసుముతో కళాశాలలోని సహాయ కేంద్రంలోనూ దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష జూన్ 8న నిర్వహిస్తారు. రాతపరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా అర్హులైన విద్యార్థులను ఎంపికచేసి ప్రవేశాలు కల్పిస్తారు.

## ఆంగ్ల మాధ్యమంలో..

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ప్రస్తుతం ఈ కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. ఆదిలాబాద్ కళాశాలను ప్రస్తుతం ఇచ్చోడలో నిర్వహిస్తున్నారు. కళాశాలలో బీఎస్సీ బీజెడ్‌సీ, బీఎస్సీ ఎంజెడ్‌సీ, బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎమ్మెస్సీఎస్, బీకాం సీఏ, బీకాం జనరల్, బీఏ హెచ్‌ఈపీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ ఆంగ్లమాధ్యమంలోనే నిర్వహిస్తున్నారు. అలాగైతే తెలుగు మాధ్యమం నుంచి వచ్చే విద్యార్థులకు ఇబ్బంది కలగదా అనే అనుమానం రావటం సహజం. అలాంటి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు నిర్వహిస్తున్నారు.

## అన్నీ ఉచితమే..

కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉచితంగానే కల్పిస్తారు. చదువుతో పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం ఎలాగూ ఉంటుంది. మూడేళ్ల కోర్సుకు గాను మూడు జతల ఏకరూప దుస్తులు, ట్రాక్ సూట్, మూడు బెడ్ షీట్లు, నైట్ డ్రెస్, రాత పుస్తకాలను ప్రభుత్వమే పంపిణీ చేస్తుంది. విద్యార్థులకు అవసరమైన స్టేషనరీ సామగ్రి, కాస్మొటిక్స్ సైతం ఉచితమే. సామగ్రి ఉంచుకునేందుకు బ్యాగ్, భోజనం చేసేందుకు పళ్లెం కూడా వారే అందజేస్తారు. ఉదయం అల్పాహారం, పాలు, 11 గంటలకు స్నాక్స్, మధ్యాహ్నం భోజనం, ప్రతిరోజూ గుడ్డు, బుధవారం కోడి మాంసం, ఆదివారం మేక మాంసం, సాయంత్రం స్నాక్స్, మిఠాయిలు, ఐస్‌క్రీం, రాత్రి భోజనం ఉంటాయి.



## ప్రణాళికాబద్ధంగా..

ప్రభుత్వ కళాశాల అనగానే ఏదో మొక్కుబడిగా నిర్వహిస్తారనే ఆలోచన వస్తే ఇక్కడంతా ప్రణాళికబద్ధంగా కొనసాగిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు క్రీడలు, 6 నుంచి 7 వరకు స్టడీ అవర్, 7 నుంచి 9 వరకు కళాశాలకు తయారవడం, 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తరగతులు, 3 నుంచి 5 గంటల వరకు క్లబ్ యాక్టివిటీ, 5 నుంచి 6 గంటల వరకు క్రీడలు, 6 నుంచి 7 గంటల వరకు స్టడీ అవర్, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు రాత్రి భోజనం, 10 గంటల వరకు స్టడీ అవర్ ఉంటాయి. ఇంత పద్ధతిగా కొనసాగిస్తుండటంతోనే మొదటి సంవత్సరం ఫలితాలు తక్కువేగా నమోదైనా, ద్వితీయ, తృతీయ సంవత్సరానికి వచ్చేసరికి ఫలితాలు ఉన్నతంగా నమోదవుతున్నాయి.

## అభిరుచులను ప్రోత్సహించేలా..

డిగ్రీ కోర్సులను చదువుతూనే విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా ఇతర అంశాల్లోనూ రాణించేలా తగిన శిక్షణ, సహకారం అందిస్తున్నారు. కళాశాలలో చదివే విద్యార్థులు ఏ పోటీ పరీక్షకు దరఖాస్తు చేసినా దానికయ్యే రుసుములను సంస్థ భరిస్తుంది. దీనివల్ల విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదు. అలాగే సివిల్స్ పరీక్ష లక్ష్యంగా చేసుకున్నవారి కోసం డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. అవసరమైన పుస్తకాలను సైతం అందించనున్నారు. వ్యక్తిత్వ వికాసం, భావ వ్యక్తీకరణలో నైపుణ్యం కోసం ప్రత్యేక తరగతులుంటాయి. ఇవి కాకుండా గుర్రపు స్వారీ, కార్ డ్రైవింగ్‌లోనూ శిక్షణ ఇస్తున్నారు. వేసవి సెలవుల్లో బాగుగా ఆసక్తిగల విద్యార్థులకు ఈ శిక్షణను హైదరాబాద్ నగరంలో ఉచితంగా అందిస్తున్నారు. కార్ డ్రైవింగ్ విజయవంతంగా పూర్తిచేసిన వారికి చోదక అనుమతిని (లైసెన్స్) సైతం ఇప్పిస్తుండటం విశేషం.

## సద్వినియోగం చేసుకోవాలి

**డాక్టర్ జగదీశ్‌చంద్ర సితార, ప్రిన్సిపల్, నిర్మల్**



2019- 20 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 25 వరకు పేర్ల నమోదుకు అవకాశం ఉంది. విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలి. రాతపరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుంది. అన్ని వసతులు, అనుభవజ్ఞులైన బోధకులతో కళాశాలలో చేరిన విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. మరింత సమాచారం కోసం కళాశాలలో లేదా 79950 60679, 83092 44286లో సంప్రదించాలి.

7:15 AM | 18.0KB/s 4G 4G 52

ఆంధ్రజ్యోతి

15/19





లడఖ్‌కు వెళ్తున్న విద్యార్థినుల బృందం

## జమ్మూకశ్మీర్‌కు వెళ్లిన సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు

**భువనగిరి టౌన్, సెప్టెంబరు 27 :** పర్వతారోహణలో భువనగిరి ఖిల్లాపై ప్రాథమిక శిక్షణ పొందిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్)మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు మంచు పర్వతాలపై పర్వతారోహణ శిక్షణకు జమ్మూకాశ్మీర్‌లోని లడఖ్‌కు శుక్రవారం తరలి వెళ్లారు. లడాఖ్‌కు వెళ్లిన బృందంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ఉండడం విశేషం. 5రోజుల పాటు మైనస్ డిగ్రీల సెల్సియస్‌లో పర్వతారోహణ శిక్షణలో పాల్గొంటారు. ఈమేరకు శుక్రవారం కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి భువనగిరి రాక్‌క్లైంబింగ్ స్కూల్ చీఫ్ కోచ్ పరమేశ్వర్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థినుల బృందం వెళ్లింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆశ్రమ మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన 60మంది విద్యార్థినులకు ఆగస్టు 30నుంచి సెప్టెంబరు 3వరకు చారిత్రాత్మక భువనగిరి ఖిల్లాపై నిర్వహించిన 5రోజుల పర్వతారోహణ శిక్షణలో చూపిన ప్రతిభ ఆధారంగా 16మంది విద్యార్థినులను లడఖ్ శిక్షణకు పంపారు. అక్కడ అత్యుత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థినులను ఎవరెస్టు, కిలిమంజారో తదితర ప్రపంచశ్రేణి పర్వతాల అధిరోహణకు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. బృందం వెంట పీడీ మహేశ్వరి, శిక్షకుడు వెళ్లారు.

## ఉద్యమాలకు సిద్ధం కావాలి : జహంగీర్

**భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబరు 27 :** వీర తెలంగాణ సాయుధ పోరాట వీరుల స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. మండల పరిధిలోని పిలాయిపల్లి

# నిధుల



14వ ఆర్థిక సంఘం
పడుతుండడంతో అంతర్గత

**భువనగిరి టౌన్, సెప్టెంబరు**
సంఘం నుంచి 2017-18 ఆర్థిక సం
భువనగిరి మునిసిపాలిటీకి రూ.2.53
క్రితం మంజూరయ్యాయి. ఈ నిధుల
లోని బైపాస్ రోడ్డు వెంట సింగన్నగు
వాటికను శృతివనంగా అభివృద్ధికి
కేటాయించారు. ఆ పనులు డీపీఆర్
యి. మరో రూ.1.12లక్షలను డీ బాస్

Advertisement
Home Centre In-Store Sale
Home Centre
homecentre

తొలి పద ప్రయోగ సూచిక 'బసవ పురాణం'
ఎర్రోజు వెంకటేశ్వర్లు సమీక్ష
నమస్తే తెలంగాణ/ చెలిమె/ 19.11.2023
November 19, 2023 / 03:45 AM IST


తొలి పద ప్రయోగ సూచిక 'బసవ పురాణం'... See more

నమస్తే తెలంగాణ

# తొలి పద ప్రయోగ సూచిక 'బసవ పురాణం'

**రాజాస్థానాల్లో ఊరేగుతున్న కవిత్వాన్ని అట్టడుగు వర్గాల వారలకు, వివిధ వృత్తుల వద్దకు తీసుకెళ్లి పట్టం గట్టారు సోమన. అందుకే సోమన తొలి సామాజిక కవి. ద్విపదలో స్వతంత్ర రచనలు చేసిన ఆదికవి.**

అచ్చమైన తెలంగాణ దేశికవి సోమన. తెలుగు, సంస్కృతం, కన్నడ భాషల్లో గ్రంథాలను వెలువరించారు. తెలుగులో శతకం, ఉదాహరణ, ద్విపద కావ్యం, రగడ, గద్య మొదలైన సాహిత్య ప్రక్రియలకు పురుడు పోశారు పాల్కుర్కి సోమనాథుడు.. జాను తెలుగుగా కీర్తిని తెచ్చిపెట్టారు.




సోమన రచనల్లో 'బసవ పురాణం', 'పండితారాధ్య చరిత్ర' ప్రఖ్యాతి చెందిన ద్విపదకావ్యాలు. 'బసవ పురాణం'లో బసవేశ్వరుని జీవిత చరిత్ర ప్రధానంగా ఉంటుంది. సందర్భానుసారంగా దాదాపు 75 మంది శివభక్తులు బిబ్బ మహాదేవి, గొడగూచి మొదలైన కథలను సరసంగా వర్ణించారు.

**'బసవ పురాణం' ఏడు ఆశ్వాసాల కావ్యం. ఈ బసవ పురాణానికి పద ప్రయోగ సూచికను తయారుచేశారు ఏడుగురు సంపాదకులు. దీని నిర్మాణంలో బూర్ల వెంకటేశ్వర్లు, డాక్టర్ తన్నీరు ప్రమోద్‌కుమార్, డాక్టర్ పొగుల విశ్వప్రసాద్, డాక్టర్ కలువకుంట రామకృష్ణ, డాక్టర్ కొత్తి రెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ మట్టా సంపత్‌కుమార్ తదితరులు ఏడు ఆశ్వాసాలకు సూచికకు అనుగుణంగా తయారు చేశారు. డాక్టర్ సరిమెల భాస్కర్ మొత్తంగా ఈ పనికి సలహాలు సూచనలిస్తూ సార్వ సమైనంత వరకు ఏక సూత్రత లోపించకుండా పర్యవేక్షించారు. ఈ పుస్తకాన్ని 'కరెంట్ సాహితి' ప్రచురించింది.**

**సూచికా నిర్మాణంలో అనుసరించిన పద్ధతులు, పరిమితులు :** పాల్కుర్కి సోమనాథుడు తన బసవ పురాణంలో ప్రయోగించిన సంస్కృత సమాసాలను యథాతథంగా చూపించారు. సోమన సంస్కృత సమాస కల్పనా చాతుర్యాన్ని ఉన్నది ఉన్నట్టు చూపించాలనేదే సంపాదకుల ఉద్దేశం. తెలుగు సమాసాలను సైతం యథారూపాల్లోనే చూపిస్తూ పరపదాలను మాత్రం ఆ పదాలు అకారాది క్రమంలో ఎక్కడ వస్తాయో అక్కడ సూచించారు. సామెతలు, జాతీయాలు, నుడి కారాలు, శబ్దపల్లవాల్లోని పదాలను విడివిడిగా చూపలేదు. విడదీస్తే అర్థస్ఫూర్తి కొరవడుతుందనేది సంపాదకుల భావన.

**తెలంగాణ పదాలు :** సోమన కాలంలో సంస్కృత భాషా దిక్పతి, గ్రాంథిక భాషా ప్రభావం ఎక్కువగా ఉండేది. జనా ప్రజల భాషను పాల్కుర్కి తన గ్రంథాల్లో పెద్దపీట వేశారు. జనం నోట్లో నానుతున్న పదాలను ఉన్నదున్నట్టుగా వాడటం సోమన నిర్భీతికి నిదర్శనం.

ఉదాహరణలు- అంగడి, అలుక, ఈడ, పెండ, ఉగ్గులు, ఒల్ల, కసువు, కుడుక, బంతి (పంక్తి), నక్కలు, మిండడు.

**తెలుగు సమాసాలు :** సోమనాథుడు అచ్చ తెలుగు పదాలతో చక్కని సమాసాలను ప్రయోగించారు. కొన్ని సమాసాలు కొత్తగా అనిపిస్తాయి. కొన్ని ఇప్పటికీ వాడుకలో ఉన్నవి కూడా ఉన్నాయి. వాటిలో అచ్చ వెన్నెల, కాకి పదుగు, ఉప్పు కోకలు, దొప్ప చెవులు, అరవిరి కంటున్, అట్ల చిప్పలున్. దోని కసువు దొప్పచెవులు అనే పదబంధం ఇప్పటికీ వ్యవహారంలో ఉన్నది.

**మిశ్రమ సమాసాలు :** సంస్కృత తెలుగు పదాలను కలిపిన సమాసాలను మిశ్రమ సమాసాలు లేదా వైరి సమాసాలు అంటారు. ఇలాంటి సమాసాలను నన్నయాదులు (జీవగఱ్ఱ, ప్రాణగొడ్డము) కూడా ప్రయోగించారు. ఇలాంటి వాటిని సోమన కూడా బసవపురాణంలో ప్రయోగించారు. తెలుగు సంస్కృత పదాల సమాసాలను కూడా ఉపయోగించారు.

రాగి కుండలము, మొద్దు పాదముల్, మంచు పుంజంబు, ముక్కంటి గణము, యమపాశంబున్, దీపకం బంబులు, యష్టి కోలలు మొదలైనవి.

**సంస్కృత సమాసాలు :** ప్రాచీన కాలంలో సంస్కృత తెలుగు భాషల్లో పాండిత్యముంటేనే గౌరవం ఉండేది. ఆ రెండు భాషల సాహిత్యాల్లో నైపుణ్యమున్న విద్వత్కవి సోమన. బసవ పురాణాన్ని శంకరాచార్యులనే కవి, 'బసవేశవిజయ'మనే పేరుతో సంస్కృతానువాదం చేశారని డాక్టర్ జి.నాగయ్య తెలిపారు.

స్వేచ్ఛా విహీనకృత్యమున, హృదయాబ్జ మకరంద ధార, అంజలీకృత కరకంజాదు, తత్త్వ సౌఖ్యజంధి, శబ్దాలంకార ప్రతిభ, ధీర మహోదార శూర గంభీర సార గుణస్తోమ ధీరేయుడు

**రెండు పాదాల సమాసాలు**

గురుభక్తి ఫలసార గుహ్యప్రసాద, పరసేవనా సుఖపరవశ లీల మరకత నీల నిర్మల పుష్యరాగ వర వజ్ర విద్రుమ వైడూర్య ముఖ్య


సోమన ఈ కావ్యంలో హొన్న, హొన్నయ్య, హిరియ, వంటి కన్నడ పదాలను కూడా ప్రయోగించారు. పాల్కుర్కి బండి 'అ' మొదటి అక్షరంగా అంట, అంపము, అయి, జొమ్ము, జాల్ల వాన మొదలైన 20 పదాలను వాడినట్టు ఈ సూచిక ద్వారా తెలుస్తుంది. కొన్ని జంటపదాలను ప్రయోగించారు. నోములు గీములు, నంటియు గింటియు, కసిబిసి, కట్టి గిట్టి మొదలైనవి. ఒకటిరెండు సార్లు మొదలుకొని ఐదు వందల సార్లకు వాడిన పదాలున్నాయి. వందకంటే ఎక్కువ సార్లు ప్రయోగించిన పదాలు ఎల్లి, బస, తన, ఎల్లన్, అందు, ఏమి, ఐ అక్షరం, దీనిలో తలమున్కలు, మేలుబంతి, పిల్లిగడ్డంబు మొదలైన జాతీయలెన్నో ఉన్నాయి.

**సంపాదకులు ఐందులో పదాలను ఎలా విడదీశారో తెలుసుకునేందుకు ఒక పద్య పాదాన్ని ఉదాహరణగా చూడండి. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన బసవపురాణ గ్రంథాన్ని తీసుకొని పద్య పాదాలకు సంఖ్యలను వేశారు. బసవపురాణం తృతీయాశ్వాసం లోనిది పద్యపాదం.**

**తల్లిగల్గిన నేల తల బడ్డలట్లు**

1 2 3 4 5 6

తల్లి అనేపదం ఒకటోసంఖ్య ఏడవ ఆశ్వాసంలో 879 పాద సంఖ్యవరకు 94 సార్లు వచ్చింది అట్లాగే మిగతావి. ఒకేరకమైన పదాలను సందర్భాన్ని శేషమ్మామో, క్రియో, అవ్యయమో సూచిస్తూ, అది ఎన్నిసార్లు వచ్చిందో కూడా తెలిపారు. కన్న (క్రియ), కన్న (విశేషం), కన్న (అవ్యయం), ఇది వీరి లోతైన పరిశీలనకు నిదర్శనం.



సంపాదకులు ఎంతో శ్రమకోర్చి 'పద ప్రయోగ సూచిక'ను తెచ్చారు. పాల్కుర్కి మీద అభిమానం, ఆరాధనే వీళ్లను ఈ పనికి పురిగొల్పింది. అంతేగాక ఆంధ్ర కవుల కొన్ని గ్రంథాలకు ఇది వరకే పద ప్రయోగ సూచికలు వచ్చాయి. తెలంగాణ ఆదికవి ద్విపద కావ్యానికి లేకపోవడం పెద్దలోటుగా భావించారు. ఆ లోటును పూడ్చటం కోసం సంస్థలు చేయాల్సిన పనిని, వీళ్లు భుజాన వేసుకొని, పూర్తి చేసి తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఎగుర వేశారు. తెలంగాణ నుంచి తెలంగాణ కావ్యంపై వచ్చిన మొదటి 'పద ప్రయోగ సూచిక' ఇదే.

ఎర్రోజు వెంకటేశ్వర్లు
94925 57037

18:38 Vo) LTE 50%

#AIRAdilabad

చేసి,భాషగా తెలుగును ఎన్నుకొని, పై వరుసలో ఉన్న రేడియో బొమ్మను నొక్కితే రాష్ట్రాలవారీగా రేడియో కేంద్రాల పట్టిక వస్తుంది. అందులో తెలంగాణ కింద కనిపించే అదిలాబాద్ కేంద్రాన్ని ఎంపిక చేసుకోండి.
ఈ క్రింది లింక్ తో  కూడా  వినవచ్చు!
bit.ly/AIRADB
#AkashvaniAdilabad #AIRAdilabad #100.2 FM





Like Comment Share

**AIR Adilabad 100.2 FM**
7 Aug ·

'రైతు అంతరంగం'
-----------------

రూ.52 వేలు, బొమ్మనపల్లికి చెందిన వేణుగోపాల్‌కు పాల్గొన్నారు. దాలని సూచించారు.

# సాహిత్య, సమాజ సేవలో 'ఎర్రోజు'

- ఇంటర్‌లోనే కవితా ప్రస్థానం ప్రారంభం
- అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాలకు సాయం

కరీంనగర్‌కల్చరల్: అన్నదాతల ఆత్మహత్యలు, కను మరుగవుతున్న కులవృత్తులు, గ్లోబలైజేషన్‌లో పల్లెల దీనస్థితి, దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యలపై తన కవిత్వాన్ని సంధిస్తూ, స్నేహ బంధం ప్రాముఖ్యతను చాటేలా రచనలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు ఎర్రోజు వేంకటేశ్వర్లు. ఇటు డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తూ ప్రవృత్తిగా సాహితీ రచనలు చేస్తున్నారు. 1969లో రాజన్న సిరిసిల్లోని ఇల్లంతకుంట మండలం కందికట్కూర్‌లో రామవ్వ–పాపయ్య దంపతులకు వేంకటేశ్వర్లు జన్మించారు. ప్రాథమిక విద్యను కందికట్కూర్ హైస్కూల్, కాలేజీ విద్య రాజరాజేశ్వర సంస్కృతాంధ్ర కళాశాలలో పూర్తి చేశారు. కరీంనగర్ సీతారాంపూర్‌లో నివాసం ఉంటూ ప్రస్తుతం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ అధ్యక్షుడిగా, వైస్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**50 వ్యాసాలు..**

ఇంటర్ చదువుతున్నప్పుడే తన కవితా ప్రస్థానం ప్రారంభించారు ఎర్రోజు. తెలంగాణ మాండలికంలో 'అద్భరాలు నేర్చుకుందాం' అనే నాటిక రాశారు. ఉస్మానియా వర్సిటీలో చదువుతున్నప్పుడే పలు మాస, దినపత్రికల్లో ఆయన కవితలు, వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ఆకాశవాణిలోనూ ప్రసారమయ్యాయి. 1990 జూన్‌లో తెలుగు వైజ్ఞానిక మాసపత్రికలో ప్రచురించిన తొలి వ్యాసం 'తెలుగు సాహిత్యంలో శౌనకీయం'. ఇప్పటివరకు 50 వ్యాసాలు



బ్లాక్‌బోర్డ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ (ఫైల్)

రాశారు. 2020లో 'బ్లాక్ బోర్డు' అనే వచన కవితా సంపుటిని వెలువరించారు. 'యెర్రోజు పసిడి పలుకుల్లు' అనే పేరుతో శతకం కూడా ఆవిష్కరించారు. 'గొంతెత్తండి' సావనీర్‌కు, 'తెలంగాణ వైభవం' కవితా సంకలనానికి సంపాదకుడిగా వ్యవహరించారు. శ్రీరాజరాజేశ్వర డిగ్రీ, పీజీ కళాశాల నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సెమినార్‌లో పాల్గొని, 'బతుకులు, కథలు–సమకాలీనత' అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. చిన్నప్పటి నుంచే ఆయనకు చిత్రకళా రంగంలోనూ ప్రవేశం ఉంది.

**సామాజిక కార్యక్రమాలు..**

వేంకటేశ్వర్లు ఏటా అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాలకు వస్త్ర, ధన రూపంలో సహాయం చేస్తున్నారు. కొంత మంది పేద విద్యార్థులకు ఫీజు చెల్లించారు. తాను చదివిన వేములవాడ కళాశాలకు స్మార్ట్ టీవీ బహూకరించారు. కరోనా సమయంలో పేదవారికి ఆహారం, నిత్యావసర వస్తువులు అందించి, తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కొన్ని ప్రైవేట్ గ్రంథాలయాలకు పుస్తకాలు అందించారు.


**వరించిన పురస్కారాలు..**



ఎర్రోజు వేసిన చిత్రం

వేంకటేశ్వర్లును ఎన్నో అవార్డులు వరించాయి. ఉత్తమ ఉపాధ్యాయ, కళాలయ రాష్ట్రస్థాయి, పాలకొల్లు, శాతవాహన, యలవర్తి ఆంజనేయ శాస్త్రి, డాక్టర్ కాలువ మల్లయ్య స్ఫూర్తి తదితర పురస్కారాలను అందుకున్నారు.

## సామాజిక సేవలో సంతృప్తి



మా ఇంట్లో కవిత్వ వాసన, వారసత్వం లేదు. కానీ మా బాపు ఇంట్లో గద్దెల మీద కూర్చొని కథలు ఎంతో చక్కగా చెప్పేవారు. నాకు కవిత్వం బాపు వల్లనే అబ్బింది. పద్య కవిత్వాన్ని వేములవాడ సంస్కృత కళాశాలలో, వచన కవిత్వాన్ని ఉస్మానియా యూనివర్సిటీలో నేర్చుకున్నాను. భావాలతో సామాజిక సేవ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. నా సంపదలోనూ కొంత ఇలాంటి కార్యక్రమాలకు వెచ్చిస్తున్నాను.

–ఎర్రోజు వేంకటేశ్వర్లు, కవి